
## ఉజ్జయినిమహాకాళేశ్వర జ్యోతి ర్లింగంను, కుటుంబ సభ్యులతో కలిసి, దర్శించుకొన్న చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య





**చీరాల, డిసెంబర్ 16,పెన్ పవర్**

కుటుంబ సభ్యులతో కలిసి, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మహాశివుని నివా సాలుగా చెప్పబడే, అత్యంత పవిత్రమైన ప్రముఖ పుణ్యక్షే త్రం, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయి ని మహా కాళేశ్వర జ్యోతిర్లింగం ను, దర్శించుకున్నారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ధర్మపత్ని బాలకొండమ్మ, కుమార్తె దేవి, కుమారులు టిడిపి యువనేత గౌరీ అమర్నాథ్, టిడిపి చీరాల నియోజకవర్గ అధికార ప్రతిని ధి మహేంద్ర నాథ్ లతో కలిసి, ఉజ్జయిని మహాకాళేశ్వర జ్యోతిర్లింగంను, దర్శించుకొని, చీ రాల నియోజకవర్గ ప్రజల సంక్షే మం కోసం, ప్రత్యేక పూజలు ని ర్వహించారు. అనంతరం ఉజ్జ యిని మహారాజు విక్రమాదిత్య టెంపుల్ ను, సందర్శించారు.

## పాలిటెక్నిక్ స్టేట్ లెవల్ ప్రాజెక్ట్ ఎక్స్పో కు ఎంపికైన, చీరాల సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రాజెక్ట్



**చీరాల, డిసెంబర్ 16, పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ విద్యార్థు ల ప్రాజెక్ట్, పాలిటెక్నిక్ స్టేట్ లె వల్ ప్రాజెక్ట్ పాలిటెక్ ఫెస్ట్ కు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కర స్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు లు సంయుక్తంగా తెలిపా రు. ఇటీవల ఒంగోలు లోని డి. ఎ.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా లలో జరిగిన,రీజనల్ పాలిటెక్ ఫెస్ట్ లో,సెయింట్ ఆన్స్ కళాశా ల పాలిటెక్నిక్ విద్యార్థులు రూపొందించిన, ఆటోమేటిక్ స్టెర్ కేస్ లైట్ కంట్రోల్ యూజింగ్ ఆర్డినో ప్రాజెక్టు కు,మొదటి బహు మతి వచ్చినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. రీజనల్ పా లిటెక్నిక్ ఫెస్ట్ నందు, 11 ప్రవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు పాల్గొ ని, ప్రదర్శించిన 56 ప్రాజెక్టుల లో, కళాశాల నుండి 11 ప్రాజె క్టులను ప్రదర్శించగా, అందు లో ఈ ప్రాజెక్టు మొదటి స్థానం సాధించిందని, బహుమతి క్రిం ద, రు.25 వేలు నగదు బహు మతి ని ఇచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును పాలిటెక్నిక్ 2వ సంవత్సరం చదువుతున్న, ఇ.సి.ఇ బ్రాంచి విద్యార్థులు, కళాశాల అధ్యాపకురాలు సి. హెచ్. భానుశ్రీ పర్య వేక్షణలో, వికాస్, ఎ. చంద్ర మణికంఠ, వై. గౌరీ శివ సాయి ప్రసాద్, యస్. లోకేష్,ల బృందం ఈ ప్రాజెక్టు ను రూపొందించారని, పాలిటెక్నిక్ డెప్యూటి డైరెక్టర్ డాక్టర్ కె.విజయభాస్కర రెడ్డి తెలిపారు. 2025 జనవరి 6, 7, 8 తేదీలలో, విజయవాడలో జరగబోయే స్టేట్ పాలిటెక్నిక్ ఫె స్ట్ లో,ఈ ప్రాజెక్టును ప్రదర్శించ నున్నట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టు తో బాటు, వివిధ బ్రాంచీలలో 5 ప్రాజెక్టులు, ప్రదర్శనకు ఎంపి కైనట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా జరిగిన అభినందన స భలో, ప్రాజెక్టులను రూపొందిం చిన విద్యార్థులను,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించి, రాష్ట్ర స్థాయిలో మరిన్ని బహుమతులు సాధిం చాలని ఆకాంక్షించారు.

# నాడు వైయస్సార్‌తో రోశయ్య

# నేడు జగనన్నతో కుప్పం ప్రసాద్

**ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 16**

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎంతోమంది రాజకీయ నాయకులను క్రమశిక్షణతో కూడిన నాయకులుగా తీర్చిదిద్దిన దివంగత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒకరైతే,ఆయన తనయుడిగా ఆయన ఆలోచనలను ఆచరణ రూపంలో దాల్చి సామాన్యులను సైతం చట్టసభల్లోకి తీసుకువచ్చిన వ్యక్తి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరిద్దరూ ఆంధ్ర రాష్ట్రంలో సీఎంలు గా పనిచేసి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారనేది జగమెరిగిన సత్యం.జనం కోసమే నాయకులు పుడతారు. నాయకుల కోసమే జనం పుడతారు అనేదానికి అర్థం నాడు వైఎస్ఆర్,నేడు జగనన్న అంటూ ఆంధ్ర రాష్ట్ర,తెలుగు ప్రజలు చెప్పుకుంటున్నారు.ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేనాటికి ఆర్థిక సంక్షోభంతో రాష్ట్రం అల్లాడిపోతూ,అప్పుల బాధలు,అప్పుల ఊబిలో కురికిపోయి ఉన్న ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని వైయస్సార్ సీఎం అయిన వెంటనే కొనిజేటి.రోశయ్యను ఆర్థిక మంత్రిగా క్యాబినెట్ లోకి తీసుకొని,వీరిద్దరి కాంబినేషన్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక సంక్షోభం నుండి కాపాడి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించారు.అప్పుల ఊబి నుండి లాభాల్లోకి ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత వైయస్సార్ కె దక్కుతుందని నేటికీ తెలుగు ప్రజలతో పాటు,యావత్ భారతదేశం కోడై పూస్తుంది.ప్రకాశం జిల్లాలో జన్మించిన కొణిజేటి రోశయ్య అన్న,ప్రతి ఏటా ఆయన ప్రవేశపెట్టే బడ్జెట్ అన్న, వైయస్సార్ ఎంతో సంతోషంతో అభిమానించేవారు.వీరిద్దరూ మచ్చ లేని మహా నేతలుగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయి అమరులైనారు.అనంతరం రాష్ట్రం రెండు ముక్కలై మరల ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో వైయస్సార్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిని చేయటంతో తండ్రి ఆశయ సాధన కోసం ప్రజల కన్నీళ్లు తుడిచి,రాష్ట్ర ప్రజల చిరునవ్వుతో ఉండాలన్న సంకల్పంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి తండ్రికి తగ్గ తనయుడు గా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. జగనన్నకు రోశయ్య లాంటి రాజకీయ ఉద్దండులు లేకపోయినా 2019కి ముందు ఉన్న ఆర్థిక సంక్షోభాన్ని,రాష్ట్ర అప్పులకు అడ్డుకట్ట వేసి,తనదైన శైలిలో రాష్ట్రాన్ని లాభాల బాట పట్టించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని కొందరు రాజకీయ విశ్లేషకులు అంటున్న మాట.ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మరింత సంక్షేమాన్ని,సరి కొత్తగా అందించేందుకు,రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి కుప్పం ప్రసాద్ కలయికతో రాష్ట్రాన్ని సంక్షేమ ఆంధ్రప్రదేశ్ గా ముందుకు తీసుకు వెళ్లేందుకు ఇప్పటికే వీరిద్దరి మధ్య సయోధ్య కుదిరిందని ప్రకాశం జిల్లాతో పాటు,రాష్ట్ర రాజకీయ పరిశీలకులు,ప్రజలు అనుకుంటున్న మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి.ఇదిలా ఉంటే ప్రకాశం జిల్లాకు చెందిన కుప్పం ప్రసాద్ కొనిజేటి రోశయ్యను గురువుగా భావించి ఆయన దగ్గర ఎన్నో రాజకీయ పాటాలు నేర్చుకుని,వైయస్ రాజశేఖర్ రెడ్డి శిష్యుడిగా, వైయస్ జగన్ మోహన్ రెడ్డికి నమ్మిన బంటుగా రాబోయే రోజుల్లో కుప్పం ప్రసాద్ రాష్ట్ర క్యాబినెట్లోకి రంగ ప్రవేశం చేస్తారని,ఇప్పటికే ఈ వార్త ఆ నోట,ఈ నోట







పడి రాష్ట్రం అంతా కల్చర్ చేస్తుంది.ఇంత జరుగుతున్న కుప్పం ప్రసాద్ మౌనంగా ఉంటూ జగన్మోహన్ రెడ్డి,తన ఆశయ సాధకుడిగా నమ్ముకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ఆలోచనలను,తనలో ఇముడ్చుకొని పార్టీ సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటిస్తూ,ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ, నిత్యం కార్యకర్తలతో పార్టీ శ్రేణులతో కలిసి పోయి వారికి భరోసా కల్పిస్తూ కుప్పం ప్రసాద్ రాజకీయ ప్రయాణం కొనసాగిస్తున్నారు.ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలనే మనస్తత్వం కలిగిన కుప్పం ప్రసాద్ అంచెలంచెలుగా ఎదిగి ప్రకాశం జిల్లా ప్రజల్లో ఒక మంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు.కష్టాల్లో ఉన్న వారికి సాయం అందిస్తూ, ఆపదలో ఉన్న వారికి చేయి అందించి,చేసిన సహాయాన్ని బయటికి చెప్పుకొని మనస్తత్వం కలిగిన కుప్పం ప్రసాద్ సేవలు ఆంధ్ర రాష్ట్రానికి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు.దీనికి తోడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు ఆయనపై మెండుగా ఉన్నాయనడంలో సందేహంలేదు.రాష్ట్ర ఆర్యవైశ్య చైర్మన్గా బాధ్యతలు చేపట్టి ఆర్యవైశ్యులతో పాటు ఇతర కులాల వారికి కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన కుప్పం ప్రసాద్ ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులుగా కోనసాగుతున్నారు.వాడు వైయస్సార్ రోశయ్య కలయికతో రాష్ట్రం అభివృద్ధి చెందిందని,రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి కుప్పం ప్రసాద్ కలయికతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని రాష్ట్ర ప్రజలతో పాటు రాజకీయ విశ్లేషకులు మాట్లాడుకుంటున్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు

- ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణపై సంతృప్తి



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం డిసెంబర్ 16:**

ఆంధ్రకేసరి యూనివర్శిటీ పరిధిలో గల డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థులకు సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఒంగోలు నగరం లోని దామచర్ల సక్కు బాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న యుజి పరీక్షలను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించి యూనివర్శిటీకి మంచిపేరు తీసుకొని రావాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు పరీక్షలను వ్రాస్తున్న విధానాన్ని సైతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరి బాబు నిశితంగా పరిశీలించారు. అనంతరం పరీక్షా నిర్వాహకులకు ఆయన పలు సూచనలు చేశారు.డి.ఎస్.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రము నందు, ఏకేవికే డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రము నందు ప్రశాంత వాతావరణంలో సజావుగా, సక్రమంగా పరీక్షలు నిర్వహిస్తూ ఉండటంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలను 16 నోడల్ కేంద్రాల పరిధిలో మొత్తం 42 పరీక్షా కేంద్రాలలో థియరీ పరీక్షలు నిర్వహిస్తూ ఉన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో ఉన్న 88 డిగ్రీ కళాశాలల నుంచి నమోదైన 10000 మంది విద్యార్థులలో 8822 మంది విద్యార్థులు 88.22 శాతం మేరకు మాత్రమే తొలిరోజు పరీక్షకు హాజరయ్యారని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఏ. భారతీ దేవి సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరుగుతూ ఉండటం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో 4 వేల మందికి పైగా అయ్యప్ప భక్తు లకు సద్ధి ఏర్పాటు చేసిన టిడిపి చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు

**అయ్యప్ప నామస్మరణతో కిక్కిరిసిన కొట్ల బజార్**



**చీరాల, డిసెంబర్ 16, పెన్ పవర్**

అంగ రంగ వైభవంగా, అత్యంత ఘనంగా, జరిగిన అ య్యప్ప స్వామి నగరోత్సవ వే డుకలలో పాల్గొన్న, 4వేల మం దికి పైగా అయ్యప్ప భక్తులకు, తెలుగుదేశం పార్టీ చీరాల పట్ట ణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, అత్యంత భక్తిశ్రద్ధలతో సద్ది ఏర్పాటు చేశారు. కొట్ల బ జారు ప్రధాన రహదారి అయ్య ప్ప నామస్మరణతో,అయ్యప్ప భక్తులతో కిక్కిరిసిపోయింది. కొట్లబజారులోని లక్ష్మీ నాని సమ్మర్ స్పెషల్ వద్ద, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన అన్నప్రసాదా న్ని(సద్ది), స్వయంగా గజవల్లి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి, అయ్యప్ప భక్తుల కు అందజేశారు.

# ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీరు విడుదల చేయాలి

## రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం డిమాండ్

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 16**

రాళ్లపాడు రైతాంగం వరి నారు ఎండిపోకుండా పైర్లు వేసుకోవడానికి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీరు అందించాలని సిపిఎం పార్టీ గుడ్లూరు, కందుకూరు ఉలవపాడు ఏరియా కార్యదర్శులు, జి వెంకటేశ్వర్లు, ఎస్ ఎ గౌస్, జి వి కుమార్ ఒక ప్రకటనలో, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో 20 అడుగులు నీళ్లు ఉన్నప్పటికీ, పొలాల్లోకి చుక్కనీరు రాని కారణంగా, నార్లు ఎండిపోతూ, పైర్లు వేసుకోలేకపోతున్నామని రైతులు విలవిలలాడిపోతున్నారని, అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్న సామెత, రాళ్లపాడు రైతాంగానికి వర్తిస్తుందని, నాయకులు ఎద్దేవ చేశారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెంటనే రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రాజెక్టు రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని సిపిఎం పేర్కొంది. గత వారం రోజుల నుండి, గేట్లు విరిగిపోయిన కారణంగా, కుడి కాలవలో నీరు పారుదల లేక, రైతులు పైర్లు వేసుకోలేక అల్లాడిపోతున్న విషయం తెలిసిందే. అధికారుల యొక్క నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఈ దుస్థితి ఏర్పడిందని సిపిఎం పేర్కొంది. రైతులు పైర్లు వేయకముందే, గేట్లకి మరమ్మత్తులు చేయించుకోవాల్సిన బాధ్యత అధికారుల మీద ప్రభుత్వం మీద ఉంది. నాట్ల తరుణంలో ఇలాంటివి ,పరిశీలన చేయటం అంటే, రైతాంగం పట్ల అధికారులకు పాలకవర్గాలకు చిత్తశుద్ధి లోపించింది అనేది అర్థం అవుతుంది.



ఎప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, గేట్లు ఎత్తటానికి, రాష్ట్రంలోని నిపుణులను రప్పించి మరమ్మత్తుల చేయించాలని, అప్పటి దాకా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, ఈ కాలం ద్వారా నీరు అందించి, పైర్లు ఎండిపోకుండా రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని చెప్పి సిపిఎం పార్టీ నియోజకవర్గ నాయకులు, ముప్పరాజు కోటయ్య, జి వెంకటేశ్వర్లు, ఎస్ ఎ గౌస్, జీవి బి కుమార్, మాదాల రమణయ్య, మద్దిశెట్టి జాలయ్య, ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేకుంటే రెండు మూడు రోజుల్లో ప్రాజెక్టు కార్యాలయం వద్ద రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

# క్రీస్తుజననం దేవుణ్ణి మానవుని చెంతకు తెచ్చింది

## క్రీస్తు నాకొరకు జన్మించాడనే నమ్మకం మనకురక్షణ తెచ్చింది -ఉజ్జీవ ప్రసంగికుడు తెనాలి రవీంద్రబాబు







**పెద్ద దోర్నాల పెన్ పవర్ డిసెంబర్ ,11**

క్రీస్తు జననం దేవుణ్ణి మానవుని చెంతకు తెచ్చింది. నా కొరకే క్రీస్తు జన్మించాడని నమ్మడం రక్షణ కల్పించిందని గుంటూరు ఉజ్జీవ ప్రసంగికుడు తెనాలి రవీంద్రబాబు ఉద్ఘాటించారు. పెద్ద దోర్నాల క్రిస్టియన్స్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం జడి లక్ష్మయ్య మైదానంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు దేవునికి మహిమ కరముగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద దోర్నాల మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాసు అధ్యక్షత వహించారు. ఉజ్జీవ ప్రసంగికుడు దైజనులు తెనాలి రవీంద్ర బాబు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడమే కాక దేవుడు మానవుడైన వేల అని, ఆయన ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలన్నారు. క్రిస్మస్ ప్రపంచంలోనే అతిపెద్ద పండుగని క్రిస్మస్ ఆనందమే కాదు మహా ఆనందం అని సంతోషమే కాదు మహా సంతోషమని వివరించారు. దేవుని నిత్యత్వము నుండి కాలములోనికి అడుగుడిగిన మంచి రోజు. దేవుని సంకల్పాలు నెరవేరిన రోజు. రక్షణ ప్రణాళిక రూపురేఖలు దిద్దుకున్నరోజని సవివరంగా వివరించారు. క్రీస్తు జన్మించాడని నమ్మడం చరిత్ర, క్రీస్తు నా కొరకు జన్మించాలని నమ్మడం రక్షణ అని వివరించారు. అనంతరం క్రిస్మస్కేక్ కట్ చేసి స్వీట్ పంచుకున్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో దైవజనులు యేసయ్య, సుధీర్ బాబు, దర్శనం యోబు, గౌతమ్ ఎల్లయ్య, తంగిరాల సురేష్, పూర్ణకంటి చంద్ర, జి బాబురావు, మాన్ల యోహాను వెంకటేశ్వర్లు పూర్ణ కంటి వెంకటయ్య, ఉప్పలపాటి వినోద్, యేసు రత్నము, పెద కాశయ్య, పిచ్చయ్య, జోసఫ్, మోజెసు పలువురు పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకించి పెద్ద దోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలిని ఘనముగా సన్మానించారు .

# ద్విచక్ర వాహనం ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి

ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు.

కొమరోలు ఎర్రపల్లి గ్రామాల మధ్య అయ్యప్ప స్వామి ఆలయల సమీపంలో ప్రమాదం.

క్షతగాత్రున్ని వైద్యశాల తరలింపు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్.



**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 16**

కొమరోలు -ఎర్రపల్లి గ్రామాల మధ్య సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం ఢీకొని గుర్తుతెలియని ఒక వృద్ధుడు(65) తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ,కడప జిల్లా నరసాపురం గ్రామానికి చెందిన జాజం బాలు అనే యువకుడు తన మోటార్ సైకిల్ పై కొమరోలు కు వస్తుండగా, కొమరోలు ఎర్ర పల్లి గ్రామాల మధ్య అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో రోడ్డు మార్జిన్లో నడుస్తున్న గుర్తు తెలియని ఒక వృద్ధున్ని ద్విచక్ర వాహనానం ఢీకొన్నది. ఆ సంఘటనలో ఆ వృద్ధుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనం ప్రమాదంలో అదుపుతప్పి బోల్తాపడడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న బాలుకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. అతనిని వైద్య చికిత్స నిమిత్తం గిద్దలూరు ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వృద్ధుని వివరాలకు కొరకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు.

# పొదిలిలో గంజాయి విక్రయదారుల అరెస్టు



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 16**

పొదిలి ప్రాంతంలో గంజాయి విక్రయాలు సాగిస్తున్న ముఠా ను పోలీసులు పట్టుకున్నారు ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను సోమవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శి డివైస్ పి లక్ష్మీనారాయణ వెల్లడించారు పొదిలి పట్టణ శివారులోని పిచ్చిరెడ్డి తోటలో నివసిస్తున్న బి కామాక్షి అనే మహిళ ఇంటి వద్ద గంజాయి విక్రయాలు సాగిస్తున్న ముఠా ఉందనే సమాచారంతో సోమవారం నాడు పోలీసులు దాడి జరిపి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు అలాగే వారి వద్ద నుండి 1.2 కిలోల గంజాయి తో పాటు ఇటీవల వివిధ ప్రాంతాల్లోని పొలాల్లో జరిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కు చెందిన 22 10 కిలోల రాగి వైరును కూడా స్వాధీన పరుచుకున్నారు ఆయా నేరాలకు ప్రధాన సూత్రధారి అయిన గురునాథం శివ అనే వ్యక్తి పరారిలో ఉన్నాడని, అతని కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని డివైఎస్పీ లక్ష్మీనారాయణ చెప్పారు అరెస్టు చేసిన నిందితులను స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరుస్తున్నామని ఆయన తెలిపారు కాగా గంజాయి మరియు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల రాగి వైరు చోరీలో ఉత్తమ ప్రతిభ చూపించి నిందితులను చోరీ సొత్తుతో సహా పట్టుకున్న పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన, సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన తెలిపారు నిందితులను స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నామని డిఎస్పి లక్ష్మీనారాయణ చెప్పారు.

# భూ సమస్యల పరిష్కారం దిశగా "రెవిన్యూ సదస్సులు"

## రెవిన్యూ సదస్సులో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల, జిల్లా డిప్యూటీ కలెక్టర్





**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 16**

గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా రెవిన్యూ సదస్సులు కొనసాగుతున్నాయని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం, కొమ్మునూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవిన్యూ సరస్సులో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా పాలనలో రైతాంగం ఎదుర్కొన్న అనేక సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. వైకాపా ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ద్వారా ఎన్నోసమస్యలను సృష్టించింది గెట్టు రాళ్లను కూడా జగన్మోహన్ రెడ్డి బొమ్మల తోకూడిన రాళ్లను వేశా రని ఈ విధంగా భూకబ్జాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు భూ వ్యవహారాల్లో అనేక అక్రమాలు , అవకతవకలు జరిగాయని ,వీటిని పరిష్కరించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం నడుంబిగించి భవిష్యత్ లో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు , కోర్టు లో లేని సమస్యల పరిస్కారం సులువుగా జరుతున్నాయనితెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ కలెక్టర్ మండల తాసిల్దార్ ఆంజనేయ రెడ్డి స్థానిక సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పాలుట్ల గుర్రపుశాల దొంగతనం కేసులను చేదించిన పోలీసులు

## పోలీసుల నిఘా నుండి ఎవరు తప్పించుకోలేరు అన్న సిఐ ప్రభాకరరావు



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 16**

సమాజంలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతు దొంగతనాలు చేస్తున్నా వారు పోలీసుల నిఘా నుండి తప్పించుకోలేరని స్దానిక సిఐ ప్రభాకరరావుఅన్నారు.సోమవారం పోలీసుస్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గుర్రపుశాల గ్రామానికి చెందిన కొన్నికూలి కుటుంభాలు బ్రతుకుదెరువు కోసం కొండేపి ,మరియు హైద్రాబాదుకు ,నాగర్ కర్నూల్ వెళ్ళారని, ఇండ్లలో ఎవరు లేని సమయాన్ని చూసిన నిందితుడు కాపుకాసి దొంగతనాలకు పాల్పడినట్లు ఆయన వివరించారు.పోలీసుల వివరాల మేరకు ,ఎసోబు అను వ్యక్తి వచ్చి తన ఇంటిని చూసుకోగ తనఇంటితో పాటు గ్రామంలోని 12 గ్రహాలలో చోరిజరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసిన పోలీసులు యస్సై పి చౌడయ్య ఆద్వర్యంలో దర్యాప్తు చేపట్టగా కొలుకుల గ్రామానికి చెందినముండ్ల రామయ్య ఈ దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని అతనిని ముద్దాయిగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.అతని వద్ద నుండి6,67,7000రుపాయల నగదును స్వాదినంచేసుకున్నారు.అతనిరిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు వివరించారు.అలాగే అక్టోబర్ 11వతేదిన యర్రగొండపాలెం విద్యుత్ శాఖ ఏఈ అల్లూరయ్య ఫిర్యాదుమేరకు పాలుట్ల ,పొన్నలబైలు గూడేలలోని సూమారు 600 సోలార్ బ్యాటరీలను దొంగిలించుకుని వెళ్ళారని ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఆ కేసును కూడా చేదించారు.స్దానిక యస్సై పి,చౌడయ్య ఆద్వర్యంలో వారి సిబ్బంది విచారణ చేపట్టి,కోప్పాక ప్రసన్నకుమార్ ,పిండి రామకృష్ణలను ముద్దాయిలుగా గుర్తించారు.వారివురుని అరెస్ట్ చేసిరిమాండ్ నిమిత్తం మార్కాపురం కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఏ యస్సై శ్రీనివాసరావు,పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.

# పువ్వాడి వెంకటేశ్వర్లను సన్మానించిన పాలపర్తి వెంకటేశ్వర్లు



**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 16**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం నీటి సంఘాధ్యక్షులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలపర్తి రమణయ్య మాట్లాడుతూ నాపై నమ్మకముంచి ఈ పదవి బాధ్యతలు అప్ప చెప్పినందుకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు , నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పాలపర్తి వెంకటేశ్వర్లు పువ్వాడి వెంకటేశ్వర్లకు దుశ్యాలువతో పూలమాలవేసి ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ మాజీ చైర్మన్ అడుచుమల్లి ప్రభాకర్ చౌదరి, మండల రైతు సంఘం అధ్యక్షుడు మన్నెం రమణయ్య, పట్టణ అధ్యక్షుడు ఖజా రహమతుల్లా, రమేష్, దేవరపు మాలాద్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ ప్రైజ్ మనీతో సౌత్ జోన్ ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 16**

గిద్దలూరు మండలం ముండ్లపాడు లో క్రిస్మస్ పండుగ వేడుకలను పురస్కరించుకొని భారీ ప్రైజ్ మనీతో సౌత్ జోన్ ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కబడి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు .ఈ నెల 21 , 22వ తేదీల్లో ఈ కబడ్డీ పోటీలు ముండ్లపాడు సెయింట్ జేకబ్స్ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కబడ్డీ పోటీల్లో పాల్గొనాలనుకునే టీంలు ఈ నెల 20వ తేది లోపల కమిటీ నిర్వాహకుల వద్ద తమ టీమ్ ల పేర్లను నమోదు చేయించు కోవాలని, అలాగే ఎంట్రీ ఫీజు 500 రూపాయలుగా నిర్ణయించినట్టు తెలియచేశారు. క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. కబడ్డీ పోటీల్లో గెలిచిన టీమ్ లకు మొదటి బహుమతి 50000 రూపాయలు, రెండవ బహుమతి 40000 రూపాయలు, మూడవ బహుమతి 30000 రూపాయలు, నాల్గవ బహుమతి 20000 రూపాయలు, ఐదవ బహుమతి 10000 రూపాయలు, ఆరవ బహుమతి 5000 రూపాయలు అందచనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆసక్తి ఉన్న కబడ్డీ క్రీడాకారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ ప్రతిభను చాటాలని కబడ్డీ పోటీ నిర్వాహకులు తెలియచేశారు.

# విద్యుత్ పొదుపును చేద్దాం ఏపీ సిపిడిసిఎల్





**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 16**

మార్కాపురం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు మార్కాపురం డివిజన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ కార్యక్రమాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ జండా ఊపి ప్రారంభించారు, విద్యుత్ శాఖ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా ఇంధనపొదుపు ఆవశ్యకత గురించి అవగాహన కల్పిస్తూ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ షియా నాయక్, వివిధ మండలాల ఏఈలు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన స్వామి





**పొన్నలూరు పెన్ పవర్ డిసెంబర్ 16**

మండలంలోని చెరుకూరు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అరికట్ల వెంకటేశ్వర్లు, చౌటపాలెం గ్రామంలోని పాతూరి మాలకొండయ్య ల మరణవార్తలు తెలుసుకొని ఆయా గ్రామాలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పర్యటించి వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయా కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్ మండవ మురళి కర్ణా కోటిరెడ్డి,ఉన్నం శ్రీను మధు పిల్లి నారాయణ పల్లపోతు రమేష్ మండలంలోని పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

